ప్రజాశక్తి

బుధవారం 5 నవంబరు 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

చేతి వృత్తిదారులకు శాశ్వత ఉపాధి

● రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

● ఆదరణ 3.0తో ఆధునిక పరికరాలు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రస్తుత పోటీ ప్రపంచంలో కుల, చేతివత్తిదారులు నిలదొక్కుకునేలా ఆధునిక పరికరాలు అందజేసి, వారికి శాశ్వత ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. కార్పొరేషన్ చైర్మన్లకు నిధులు, విధులతో పాటు వారి గౌరవాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్లతో ఆత్మీయ సమావేశాల సందర్భంగా విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో మంగళవారం ఏడు కార్పొరేషన్ చైర్మన్లతోనూ, డైరెక్టర్లతోనూ మంత్రి సవిత భేటీ అయ్యారు. ఆదరణ 3.0 పథకం అమలులో భాగంగా తమ కుల వత్తులకు ఏవిధమైన పరికరాలు కావాలో... ఆయా కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, టీడీపీతోనే బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించిందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు బీసీల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీ బిడ్డలకు ఆరోగ్యభద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సాహించేలా స్పోర్ట్స్ కిట్లతో పాటు ట్రాక్ సూట్ లు కూడా అందజేయనున్నామన్నారు. బీసీ నిరుద్యోగ యువతకు డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్ లను ఉచితంగా అందజేసి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నత స్థానాల్లో నిలపేలా కూటమి ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. గతంలో ఆదరణ, ఆదరణ 2.0 అమలు చేసిన సీఎం చంద్రబాబునాయుడు ఇప్పుడు రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత వెల్లడించారు.

7న రెడ్ షర్ట్స్, శారీస్ వాలంటీర్ల కవాతు

● ఎంబి విజ్ఞాన కేంద్రంలో సభ ● హాజరుకానున్న బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ : సోవియట్ రష్యాలో తొలి సోషలిస్టు విప్లవం విజయవంతమైన నవంబర్ 7న విజయవాడలోని భారీ రెడ్‌షర్ట్స్, శారీస్ వాలంటీర్ల కవాతు, సభ జరుగుతాయని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తెలిపారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్లో వారు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉదయం 10 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద నుండి కవాతు ప్రారంభమై పోలీసు కంట్రోల్ రూమ్, ఏలూరు రోడ్డు, అప్సరా థియేటర్, మ్యూజియం రోడ్డు, హెల్ప్ హాస్పిటల్ మీదుగా రాఘవయ్య పార్క్ సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం వరకు సాగుతుందని వివరించారు. అనంతరం ఎంబి విజ్ఞాన కేంద్రంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు పాల్గొంటారని తెలిపారు. వామపక్షాల శ్రేణులు, అభ్యుదయ, లౌకిక, ప్రజాస్వామిక వాదులు, యువతీ యువకులు, మహిళలు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని ఈ కార్య క్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. నేడు జాతీయ, అంతర్జాతీయంగా పచ్చి మితవాద, కార్పొరేట్ శక్తులు రాజ్యమేలుతున్నాయని, ప్రజలను సమస్యలు చుట్టుముట్టాయని, ఇటువంటి తరుణంలో సోషలిస్టు విప్లవం, దాని ఔన్నత్యాన్ని నేటి తరం ప్రజలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. సోవియట్ రష్యాలో విప్లవం జయప్రదమై 108 సంవత్సరాలవుతున్నాయన్నారు. ఆ విప్లవం మానవాళికి మార్గం చూపిందన్నారు. ఆ విప్లవ స్ఫూర్తి ప్రపంచమంతా వ్యాపించిందన్నారు. మన దేశంపై కూడా ఆ ప్రభావం పడిందన్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమానికి ఊపరినిచ్చిందన్నారు. దేశంలో పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయన్నారు. దోపిడీని, బానిసత్వాన్ని తరిమికొట్టి పేదలు, రైతులు, కష్టజీవులు, మహిళలు తదితరులందరికీ రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకత ప్రస్తుత పరిస్థితుల్లో మరింత పెరిగిందన్నారు. మీడియా సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న డి.వి.కృష్ణ, చిత్రంలో కాశీనాథ్, శ్రీనివాస్

రైతుల పట్ల ప్రభుత్వం నిర్దయం

● మాజీ సిఎం, వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి

● మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

చంద్రబాబు దృష్టిలో రైతు వ్యవసాయం చేయడం దండగ అని, దీనికి తగ్గట్టుగానే టిడిపి కూటమి ప్రభుత్వం తుపానుకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతుల పట్ల నిర్దయగా వ్యవహరిస్తోందని వైఎస్.జగన్‌మోహనరెడ్డి విమర్శించారు.కృష్ణాజిల్లాలోని మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఉదయం విజయవాడ పటమట నుంచి మొదలైన జగన్ పర్యటన మచిలీపట్నం మండలం సీతారామపురం, ఎస్‌ఎన్ గొల్లపాలెం వరకు సాగింది. గూడూరు మండలం రామరాజుపాలెం (ఆకుమర్రు లాకు) వద్ద గట్టుమీదుగా పొలాల్లోకి వెళ్లి తుపానుకు దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించారు. ఆ గ్రామానికి చెందిన రైతులు కోమటి సాయిబాబు, పరిసె వెంకటేశ్వరరావు, గణేశన రమేష్‌బాబు, దేసు ప్రసాద్ తదితరులు వరి పంటకు జరిగిన నష్టాన్ని జగన్‌కు వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో తమకు అందిన సాయాన్ని, ప్రస్తుతం ఎన్యుమరేషన్లో జరుగుతున్న లోపాలను జగన్‌కు వివరించారు. రైతులు తమ ఆవేదనను జగన్ ముందు వ్యక్తం చేశారు. పంట నష్టం అంచనా వేయలేదని, ఇన్‌పుట్ సబ్సిడీ 18 నెలలుగా రాలేదని వాపోయారు. ఈసందర్భంగా వైఎస్ జగన్ బాధిత రైతులతో మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏ రైతు వద్ద అధికారులు ఎన్యుమరేషన్ చేసేందుకు రాలేదన్నారు. రైతులకు దరఖాస్తు చేసుకునే సమయం ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 85 లక్షల మంది రైతులకు బీమా ప్రీమియం చెల్లించామన్నారు. ఇప్పుడు 19 లక్షల మంది రైతులకు మాత్రమే బీమా ఉందన్నారు. రామరాజుపాలెంలో పంట పొలాలను చూసేందుకు వాహనం దిగినప్పుడు అభిమానులు బారికేడ్లను తోసుకుని జగన్ వెంట లోపలకు వచ్చేందుకు ప్రయత్నించారు. కార్యకర్తలు జై జగన్ నినాదాలు చేశారు. వైసిపి అభిమానులను, కార్యకర్తలను నియంత్రించడం పోలీసులకు కష్టంగా మారింది. కంకిపాడు మండలం నెప్పల్లి వద్ద జగన్ కాన్వాయ్‌లో వాహనాలు ఢీ కొన్నాయి. అయితే ఎటువంటి నష్టం వాటిల్లకపోవడంతో నాయకులు ఊపిరిపీల్చుకున్నారు.

పరిహారం, బీమా ఇవ్వాలి, ధాన్యం కొనాలి

జగన్‌మోహన్‌రెడ్డి

చంద్రబాబు దృష్టిలో రైతు వ్యవసాయం చేయడం దండగ అని, దీనికి తగ్గట్టుగానే టిడిపి ప్రభుత్వం తుపానుకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతుల పట్ల నిర్దయగా వ్యవహరిస్తోందని వైఎస్.జగన్‌మోహనరెడ్డి విమర్శించారు. గూడూరు మండలం రామరాజుపాలెం (ఆకుమర్రులాకు)ల వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ మొంథా తుపాను పంట నష్టాన్ని తగ్గించి చూపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. విపత్తులకు నష్టపోయిన పంటలకు పరిహారం, బీమా చెల్లించడంతోపాటు రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రూ.600 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీని పెండింగ్లో పెట్టిందన్నారు. పంట పెట్టుబడి సాయం, రైతు భరోసాను తమ ప్రభుత్వ హయాంలో ఎప్పటికప్పుడు అందించామని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అన్నథాత సుఖీభవ కింద రైతులకు గత రెండేళ్లలో రూ.40 వేల చొప్పున ఇవ్వాల్సి ఉందని, అయితే ఇప్పటి వరకు కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. పర్యటనలో విజయవాడ నుండే రోడ్డు పొడవునా జగన్‌కు రైతులు, మహిళలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. దారి పొడవునా జగన్‌కు రైతులు తమ కష్టాలు చెప్పుకున్నారు. తుపాను దెబ్బకు తడిసిన వరి కంకులు, కుళ్లిపోయిన పసుపు, అరటి పిలకలను చూపించారు. బాధిత రైతులను జగన్ ఓదార్చారు. ఈడుపుగల్లులో మహిళా రైతులు జగన్‌కు కలిశారు. జగన్ పర్యటన సందర్భంగా విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.



జగన్ కాన్వాయ్‌కు ఎదురెళ్లి దెబ్బతిన్న పంటలను చూపుతున్న రైతులు, వైసిపి శ్రేణులు; అరటిని మొక్కను పరిశీలిస్తున్న వై.ఎస్.జగన్మోహనరెడ్డి

పోలీసులపై మాజీ ఎంఎల్ఎ కైలే ఆగ్రహం

పామర్రు బైపాస్‌లోని కె హోటల్, గోపువానిపాలెం అడ్డరోడ్డు వద్ద జగన్‌కు మాజీ ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్, ఎంపిపి, జడ్‌పిటిసిలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. బలిపర్రు అడ్డరోడ్డు వద్ద రైతులు తుపానుకు దెబ్బతిన్న వరి దుబ్బులను చూపారు. గోపువానిపాలెం అడ్డరోడ్డు వద్ద జగన్ వద్దకు వెళ్లకుండా పోలీసులు రోప్ పార్టీ ఏర్పాటు చేయడం, వైసిపి కార్యకర్తల బైక్ తాళాలను పోలీసులు తీసుకోవడంతో మాజీ ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్ అగ్రహం వ్యక్తం చేశారు.

తిరువూరు పంచాయితీ !

క్రమ శిక్షణా కమిటీ ముందు హాజరైన కొలికపూడి, కేశినేని

ప్రజాశక్తి - తిరువూరు : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మధ్య నెలకొన్న వివాదంపై మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో మంగళవారం టిడిపి క్రమశిక్షణా కమిటీ సమావేశం ముగిసింది. సుమారు నాలుగు గంటలపాటు సమావేశం జరిగింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతోపాటు క్రమశిక్షణ కమిటీలోని కొనకళ్ల నారాయణరావు, వర్ల రామయ్య, ఎం.ఎ.షరీఫ్, పంచుమర్తి అనురాధ ఎదుట కొలికపూడి హాజరై వివరణ ఇచ్చారు. ఉదయం 11 గంటలకు వచ్చిన ఎంఎల్ఎ 4 గంటలపాటు తన వాదనను వినిపించి నివేదిక రూపంలో కమిటీకి అందజేశారు. విచారణ అనంతరం ఎంఎల్ఎ కొలికపూడి టిడిపి కేంద్ర కార్యాలయం నుంచి బటయకు వచ్చి మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎంపి కేశినేని చిన్ని క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై ఎంఎల్ఎ కొలికపూడి వ్యవహార శైలిని వివరించారు. "నేను చంద్రబాబుకు వీర భక్తుడిని, పార్టీయే నాకు





దైవం, చంద్రబాబు మాకు సుప్రీం' అని చెప్పారు. 'నాకు తిరువూరులో జరిగిన అవమానం కంటే ఎంఎల్ఎ వల్ల పార్టీకి ఎక్కువ నష్టం జరిగింది' అని అన్నారు. నియోజకవర్గ కార్యకర్తల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం ఉంటుందని తాను భావిస్తున్నానని ఎంపి పేర్కొన్నారు. చంద్రబాబు తీసుకునే నిర్ణయాన్ని తూచ తప్పకుండా పాటిస్తానని ఎంఎల్ఎ కొలికపూడి చెప్పినట్లు టిడిపి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఎంపి, ఎంఎల్ఎ ఇచ్చిన వివరణను క్రమశిక్షణ కమిటీ రాత పూర్వకంగా అధినేత చంద్రబాబుకు అందజేయనుంది.

NOTICE

BEFORE THE COURT OF VTH ADDITIONAL DISTRICT JUDGE, ELURU

M.V.O.P.No.375/2025

Between:

Dolla Lalitha Kumari & Ors ...Petitioners

And

Krishnath Mahamane & Ors ...Respondents

To.

R3:

The Claims Manager, Bajaj Allianz General Insurance Company Ltd., Hyundai Showroom Upstairs, Labbipet, M.J.Road, Opp.Prashanthi Hospital, Vijayawada.

You are Respondent No.3 in the above mentioned M.V.O.P.No.375/2025. You are evading to receive the summons sent to you in the above matter. As per the order of 5th Addl. District Judge Court, Eluru you are here by directed to appear before the Court on 14.11.2025 at about 10.30 A.M without fail. Failing which you will be set Ex-PARTE and proceedings will continue further against you.

(As per the orders of 5th ADJ Court, ELURU)

Adjournment Date: 14.11.2025

N.V.V.Satyanarayana
Nimmala Naveen, Advocates,
Bhimavaram.

IN THE COURT OF THE 10TH ADDL. DISTRICT JUDGE, KRISHNA AT MACHILIPATNAM

E.A. No.105/2024 in E.A. No.29/2024 in E.P. No.2/2021 in O.S. No.27/2015

Between :

Avula Babu Rajendra Prasad ... Petitioner/ D.Hr

Vs

Killana Sarojini & others ... Respondents/ J.Drs

To :

R6) Killana Ramakrishna.
S/o. Jagannadam, R/o D.No. 9/162,
Balaramuni peta, Machili patnam,
Krishna Dist.

పై నెంబరు E.A. No.105/2024 in E.A. No.29/2024 in E.P. No.2/2021 in O.S. No.27/2015 రున 6వ రెస్పాండెంట్ యొక్క నోటీసు అమలు నిమిత్తం ది. 18-11-2025వ తేదీకి వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల పై నెంబరున మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయట మైనది.

ఇట్లు
పేర్ని సురేష్‌బాబు
న్యాయవాది
మచిలీపట్నం
సెల్ నెం.93464 22969

మచిలీపట్నం
ది.04-11-2025

BEFORE THE HONOURABLE CO-OPERATIVE TRIBUNAL OF ANDHRA PRADESH AT VIJAYAWADA

O.P No.94 of 2025

Between:

Peoples Mutually Aided Co-operative Credit Society Limited, Rep by its Authorized Signatory ...Petitioner

AND

Devanaboyina Adhinarayana & 3 Others ...Respondents

To,

Respondent -1

R-1, Devanaboyina Adhinarayana, S/o. (Late) Malakondaiah, R/o. Plot No. 21-11-64, Opp. SBI Road, Near Arogyakendram, Madhura Nagar, Vijayawada -11

You are hereby informed that in the above proceedings, you have to appear before the above Honourable court, on 26-11-2025, at 10:30 a.m. either in person or through your advocate. In case of your non appearance before the above Honourable court, the matter will be adjudicated in your absence.

B.O

U.R.P. Srinivas,
Advocate,
F-1, Ankur Complex,
Governorpet.

VIJAYAWADA,
Dt.01.11.2025.

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA

O.S. No. 849/2020

Between :

Union Bank of India (Erstwhile Andhra Bank), Governorpet Branch, Vijayawada .... Plaintiff

AND

M. Prakasa Rao and another .... Defendants

Substitute Service of Summons

Defendant No.1 : **M. Prakasa Rao, S/o Late** Pullaiah, D.No. 21-9/2-17, Paata Baavi Road, Madhura Nagar, Vijayawada-11.

Defendant No.2 : M. Ratna Subhashini, W/o Prakasa Rao, D.No. 21-9/2-17, Paata Baavi Road, Madhura Nagar, Vijayawada-11.

పై నెంబరు దావాలో ఒకటి మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు పై నెంబరు దావా సమన్లు పంపగా అందుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు దావా సంగతులు తెలియజేయ వలసినదిగా పై కోర్టు వారు ఆదేశించి వున్నారు. కావున ది. 21-11-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా అభ్యంతరాలు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 21-11-2025

ఇట్లు
ఎల్.వి.వి.ఎన్.భాను ప్రియ,
ఎస్.వి.సుబ్బారావు,
అడ్వకేట్స్, విజయవాడ.
ఫోన్ : 94414 63180

విజయవాడ.
ది.01-11-2025

మహారాజ శ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No.90/2022 IN ACP No.67/2014

Margadarsi Chit Fund, Pvt. Ltd
Rep.by its Branch Manager cum
Foreman, Gudivada ....DHR

And

Mr. Meka Murali Krishna & others ...JDRs

JDR No. 1: Meka Murali Krishna, S/o M. Bala Prasada Rao, age 49 Years, **O/o** Meka Murali Krishna Lorry Office, D.No. 14-339, Near Railway Community Hall, ZP Guest House Road, Gudivada, **R/o** D.No.13-286, Sree Sai Lakshmi Nivas Patimeeda, Gudivada, Krishna Dist.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్/జెడిఆర్ నెం.1 కి Rule 54 నోటిసును పేపర్ పబ్లికేషన్ ద్వారా సర్వ్ చేయించుటకు శ్రీ కోర్టువారు పై నెంబర్ పిటిషన్ ను ది.02-12-2025 వ తేదికి వాయిదా వేసివున్నారు. సదరు తేదిన ఉదయం 10-30 గం॥లకు 1వ రెస్పాండెంట్/జెడిఆర్ స్వయంగా గాని, లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని పై తేదీన పై కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరు గల పిటీషన్ 1వ రెస్పాండెంట్/జెడిఆర్ పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించ బడునని ఇందుములంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

గుడివాడ
04-11-2025

KODALI HARINATH
ADVOCATE, GUDIVADA

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) గన్నవరం

E.P. No. 4/2025

Between :

బొమ్మారెడ్డి మేరి సరోజ .... డిహెచ్ఆర్ / ప్లెయింటిఫ్

అండ్

రాజు ఇండస్ట్రీస్, ప్రొ॥ మజ్జి అప్పలరాజు .... జెడిఆర్ / డిఫెండెంట్

జెడిఆర్ అడ్రస్ :-

రాజు ఇండస్ట్రీస్, ప్రొ॥ మజ్జి అప్పలరాజు, తండ్రి : సూర్యనారాయణ, నివాసం : శ్రీలక్ష్మిదుర్గ రెసిడెన్సీ, గౌరీశంకర్‌వీది, మురళినగర్, విజయవాడ, కృష్ణాజిల్లా.

ప్రతివాదిపై ఈ నెంబరు పిటీషన్‌లో మీరు జెడిఆర్ / ప్రతివాది అయిన రాజు ఇండస్ట్రీస్ ప్రొ॥ మజ్జి అప్పలరాజు మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి ఎగ్జిక్యూషన్ పిటీషన్ సమన్లు పంపినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టువారు ది. 25-11-2025నకు వాయిదా వేసివున్నారు. కావున మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ సదరు కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు మీరు హాజరు కాగలరు. లేనియెడల సదరు దావాలో మీకు పరోక్షంగా తీర్మానించెదరు.ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 25-11-2025

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయడమైనది.

బి.రమేష్‌బాబు, అడ్వకేట్,
59ఎ-21/3-2/7, ఎఫ్ఎఫ్-3,
వెంకటసాయి రెసిడెన్సీ,
విజయనగర్ కాలనీ,
విజయవాడ- 520007.
సెల్ : 93900 99992

కీలక ప్రగతి సూచికల లక్ష్యాలను సాధించాలి

కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : స్వర్ణాంధ్ర విజన్ - 2047కు సంబంధించిన కీలక ప్రగతి సూచికల లక్ష్యాలను అన్ని శాఖలు పూర్తి స్థాయిలో సాధించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో స్వర్ణాంధ్ర విజన్ - కేపీఐల లక్ష్యాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కొన్ని శాఖలు బి, సి గ్రేడులలో ఉన్నాయని, ఇవి తప్పనిసరిగా ఏ గ్రేడ్‌లోకి రావాలని ఆదేశించారు. వీఎంసి, పోలీస్, ఆరోగ్య, విద్యా, సహకార శాఖలు మరింత పురోగతి సాధించాలన్నారు. ప్రగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు. ఎలక్ట్రానిక్ ఆరోగ్య రికార్డులను (ఈహెచ్ఆర్) పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు వారానికి ఒకసారి అంగన్వాడీలను తనిఖీ చేయాలని, అందరికీ పోషకాహారం అందేలా చూడాలని చెప్పారు.

IN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S. NO. 935 OF 2020

Between: Canara Bank erstwhile Syndicate Bank, Pathapadu Branch, Vijayawada rural Krishna District Rep. by its Branch Manager..Plaintiff

AND

M/S Asiya Castings, Rep by its prop Saddam Hussain, S/o Shaik Khaja Peer.

2.Saddam Hussain S/o Shaik Khaja Peer Mohammad, D.No. 43-107-1/1, Andhra Prabha Colony, Ajith Singh Nagar Vijayawada-520015 **...Defendants**

WHEREAS the plaintiff has instituted a suit against you for the plaintiff mentioned relief vide plaint copy attaché herewith, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the day of **17-11-2025 at 10-30** o'clock in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence.

Advocates for Plaintiff
M.S. Ravikanth B.com LLM
ADVOCATE
D.No. 21-7-24, Rama Raju Street,
Satyanarayanapuram,
Muthyalamapadu, Vijayawada-11.
Cell: 9948999775
email: ravikanthms@gmail.com

IN THE COURT OF VII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

I.A. NO. 521/2024 O.S. NO. 254/2015

Vankadaru Ramakrishna ... Petitioner / Plaintiff

And

Vankadaru Nageswara Rao and 11 others .... Respondents / Defendants

Substitute Service of Summons

Respondent No.7 : Vandanapu Sudheer, S/o Raghava Rao, R/o Besides Panama Tooth Powder, Gudugu peta, Machilipatnam.

Respondent No.8 : Vandanapu Jaya Naga Venkata Sumalatha, D/o Raghava Rao, R/o Besides Panama Tooth Powder, Gudugupeta, Machili patnam.

Respondent No.12 : Vandanapu Raghava Rao, S/o veera Raghavaiah, R/o Besides Panama Tooth Powder, Gudugupeta, Machili patnam.

పై నెంబరు పిటీషన్‌లో 7, 8 మరియు 12వ రెస్పాండెంట్స్ అయిన మీకు పై పిటీషన్ నోటీసులు పంపగా తీసుకొనక కాయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు పిటీషను సంగతులు తెలియ చేయవలసినదిగా పై కోర్టువారు ఆదేశించి వున్నారు. కావున ది. 14-11-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా తమ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరయి మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 14-11-2025

Vemuri Ravi Sankar,
Advocate, Vijayawada.
Ph : 99480 84979

విజయవాడ
ది.27-10-2025

BEFORE THE PRAKASAM DISTRICT MOTOR VEHICLE ACCIDENTS AND CLAIMS TRIBUNAL

(IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE ONGOLE:)

M.V.O.P No. 103/2024

Between

Rajampalli Lakshmi Siva Kavya Maheswari @ Kavya ......Petitioner

And

Kolusu Balavamsikrishna and others .....Respondents

To:

R1) Kolusu Balavamsikrishna
S/o Suryanarayana.aged 21 years,
Driver,R/o 9-65-A, Sivaji Peta, Dokiparru Village, Gudlavalleru Mandal. NTR Krishna District - 521332.
(Driver of Ashok Leyland Goods Carriage -LMV bearing no: AP 39 UN 3045).

పై ఎం.వి.ఒ.పి కేసులో కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు పలుమార్లు నోటీసులు పంపియున్ననూ, మీకు నోటీసులు అందనందున పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసు కొరకు పై కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున 05-12-2025ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేక మీ లాయరు గారి ద్వారా గాని పై ఎం.వి.ఒ.పి కేసులో పై కోర్టు వారి ఎదుట హాజరుపడి పై ఎం.వి.ఒ.పి కేసు విషయమై మీఆక్షేపణలు ఉన్నయడల తెలియజేసు కొనగలరు, లేనియడల పైఎం.వి.ఒ.పి కేసు విషయమై మీపరోక్షమున కోర్టు వారు తీర్మానము చేయుదురని ఇందుమూలంగా మీకు రూఢీగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 05-12-2025

ఉదయం 10.30 నిమిషములకు,

ఇట్లు
విరిగినేని నరసింహారావు
జాజుల మాధురి,
కొమ్మాలపాటి ప్రమీలారాణి
Ch. బాబురావు,
P.వెంగళరావు, S.మమత,
పిటిషనరు తరపు న్యాయవాదులు, ఒంగోలు,
Ph: 9440077226

BEFORE THE PRAKASAM DISTRICT MOTOR VEHICLE ACCIDENTS AND CLAIMS TRIBUNAL

(IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE ONGOLE:)

M.V.O.P No. 102/2024

Between

Rajampalli Venkata Naga Sai Pravallika .....Petitioner

And

Kolusu Balavamsikrishna and others .....Respondents

To :

R1) Kolusu Balavamsikrishna
S/o Suryanarayana.aged 21 years,
Driver,R/o 9-65-A, Sivaji Peta, Dokiparru Village, Gudlavalleru Mandal. NTR Krishna District - 521332.
(Driver of Ashok Leyland Goods Carriage -LMV bearing no: AP 39 UN 3045).

పై ఎం.వి.ఒ.పి కేసులో కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు పలుమార్లు నోటీసులు పంపియున్ననూ, మీకు నోటీసులు అందనందున పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసు కొరకు పై కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున 05-12-2025 ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేక మీ లాయరు గారి ద్వారా గాని పై ఎం.వి.ఒ.పి కేసులో పై కోర్టు వారి ఎదుట హాజరుపడి పై ఎం.వి.ఒ.పి కేసు విషయమై మీ ఆక్షేపణలు ఉన్నయడల తెలియజేసు కొనగలరు, లేనియడల పైఎం.వి.ఒ.పి కేసు విషయమై మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానము చేయుదురని ఇందుమూలంగా మీకు రూఢీగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 05-12-2025

ఉదయం 10.30 నిమిషములకు,

ఇట్లు
విరిగినేని నరసింహారావు
జాజుల మాధురి,
కొమ్మాలపాటి ప్రమీలారాణి
Ch. బాబురావు,
P. వెంగళరావు,
S. మమత,
పిటిషనరు తరపు న్యాయవాదులు, ఒంగోలు,
Ph: 9440077226

NAME CHANGE

I, Ramisetti Venkayamma, D/o. Ex. No. 12145904-X: GNR R.Sitaramaiah (Late), R/o. H.No. 5-28, Padamata Bazar, Alluru Village, Veerullapadu Mandal, Krishna District, Andhra Pradesh 521181, I have changed my name from venkataravamma to **RAMISETTI VENKAYAMMA** and date of birth is 21-11-1960 vide affidavit dated 04-11-2025 both names are pertaining one and same.

పేరుమార్పు

నేను బొంత దావీద్ కుమార్ S/o బొంత దుర్గారావు నివాసం డోర్ నెం:5-7-12, బోయనవారి వీధి, ఫ్రైజర్ పేట, చిట్టినగర్, విజయవాడ.

ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు **బొంత దావీద్‌కుమార్** అని నమోదు కాబడినది. ఇప్పుడు న్యూమరాలజీ ప్రకారం నా పేరు మార్పు చేసుకోగా **బొంత నగేష్ కుమార్** S/o **బొంత దుర్గారావు** (Bontha Nagesh Kumar S/o Bontha Durga Rao) గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **బొంత నగేష్ కుమార్** గా పిలవబడును.ఆధార్ లో మార్పు కొరకు

BEFORE THE HONOURABLE CO-OPERATIVE TRIBUNAL OF ANDHRA PRADESH AT VIJAYAWADA

M.P No.65 of 2025 IN O.P No. 24 of 2024

Between:

Peoples Mutually Aided Co-operative Credit Society Limited, Rep by its C.E.O. ..... Petitioner

AND

Pilla Bhujangeswara Rao & 3 Others ....Respondents

To,

Respondent - 1

R-1, Miriyala Pravalika, D/o. (Late) Venkata Krishna Kishore, R/o. D. No.21-10/5-64, Srinivasa Nilayam, 3rd Line, Teachers Colony, Srinagar Colony, Satyanarayanapuram,Mutyalampadu, Vijayawada.

You are hereby informed that in the above proceedings, you have to appear before the above Honourable court, on 17-11-2025, at 10:30 a.m. either in person or through your advocate. In case of your non appearance before the above Honourable court, the matter will be adjudicated in your absence.

B.O.

U.R.P. Srinivas,
Advocate,
F-1, Ankur Complex,
Governorpet.

VIJAYAWADA,
Dt.01.11.2025.

మహారాజశ్రీ నందిగామ16వ అదనపు జిల్లా కోర్టులో

GWOP No. 76/2025

Between :

Kalyanapu Sujatha W/o Late Hari Krishna R/o D.No. 6-149B, Near Mahalakshmi Chettu, Nakkalampet Village, Kanchikacherla Village, NTR District ... Petitioner

AND

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరు మైనరు పిటీషనరు అయిన కళ్యానపు భావన మైనరు అయినందున, సదరు మైనరు పిటీషనరు, కళ్యానపు సుజాతగారి సంరక్షణలో వుండి వున్నందున, సదరు మైనరు పిటీషనరు తాలూకు పిటీషన్ షెడ్యూలు దాఖలా స్తిరాస్తిని విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసుకొనివున్నారు. సదరు పిటీషన్‌లో ఎవరికైననూ ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 10-11-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని రికార్డు చేసి, తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

కృష్ణాజిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా కంచికచర్ల గ్రామపంచాయతీ ఏరియాలోని కంచికచర్ల గ్రామం తాలూకు డి.నెం. 687/2, రు య. 3-97 శెంట్లు మింజుమలె య 1-97 శెంట్లు స్థిరాస్తి శేరీ మెరకభూమికి హద్దులు :-

తూర్పు : 9వ నెంబరు జాతీయ రహదారి (బైపాస్)
దక్షిణొ : మాగంటి నరశింహారావు, యరమరెడ్డి గురు ప్రసాద్ గార్ల భూమి
పడమర : కట్టా పుల్లయ్య వగైరాల భూమి
ఉత్తరం : యన్‌యస్.పి. కాలువ

ఈ నాలుగు హద్దుల మధ్యస్థమైన య.1-97 సెంట్లు మెరక భూమిని, సదరు భూమికి సంబంధించిన యావత్ యీజ్‌మెంట్ హక్కు.

ఇట్లు
డాక్టర్ ధారా సత్యనారాయణ
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
కడియాల బుచ్చిబాబు వీధి,
మొగల్‌రాజపురం,
విజయవాడ - 520010.
సెల్: 9440320435

విజయవాడ.
ది.1-11-2025



క్యూఆర్ కోడ్‌తో పూర్తి సమాచారం

ప్రజాశక్తి-గుడివాడ: స్వర్ణ పంచాయతీ వెబ్ సైట్ క్యూఆర్ కోడ్‌తో ప్రజలకు పూర్తి సమాచారం తెలుస్తుందని ఎంపిడివో బివై విష్ణుప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో స్వర్ణ పంచాయితీ వెబ్‌సైట్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఎంపిడివో విష్ణుప్రసాద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌లో పంచాయతీల టాక్స్‌లు, నాన్‌టాక్స్ ఎరియర్స్ (బకాయిలు) అంశంలకు ఈ క్యూర్ కోడ్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: బంగారు కుటుంబాలకు జీవనోపాధి కల్పించి పేదరికం నుండి బయటపడేందుకు చేయూతనందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం డోకిపర్రు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో పి4 కార్యక్రమంపై కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ల సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. తొలుత మండలంలోని కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వారికి అప్పగించిన బంగారు కుటుంబాలలో ఎవరు ఎలా ఉన్నారు, వారికి ఏమి కావాలి అనే అంశాలపై అభిప్రాయాలను సచివాలయాల వారీగా అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. చాలా మంది టైలరింగ్, టిఫిన్ హోటళ్లు, ఇస్త్రీ, తోపుడు బండ్లు, కూరగాయలు, పండ్లు, పచ్చళ్ల వ్యాపారం, కిరాణా దుకాణాలు, కార్పెంటర్, బడ్డీకొట్లు, గొర్రెలు, గేదెల వ్యాపారం, విస్తరాకుల వ్యాపారాలకు ప్రభుత్వం సహాయమందిస్తే తాము జీవనం సాగిస్తామని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా పింఛన్లు రావాల్సిన వారికి అందించే ఏర్పాటు



చేస్తామని, మురుగునీటి వ్యవస్థను బాగు చేస్తామని, దివ్యాంగులకు సహకారం అందిస్తామని చెప్పారు. బంగారు కుటుంబాలు కోరిన విధంగా వివిధ రకాల వ్యాపారాలు చేసుకొనుటకు వారికి చేయూతను అందించి జీవనోపాధి కల్పించేందుకు మెగా ఇంజనీరింగ్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, జిల్లా పశుసంవర్థక అధికారి చిన్న నరసింహులు, తహసిల్దారు బి.లోకరాజు, ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, వెలుగు ఏపీఎం పాండురంగ ప్రసాద్, గ్రామ సర్పంచ్ గోసాల జ్యోతి, మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

అక్షయకు అభినందన

ప్రజాశక్తి-ఉయ్యూరు: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న అసెంబ్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మాక్ అసెంబ్లీ మాకోసం కార్యక్రమానికి ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఉప్పల అక్షయ ఎంపికైంది. పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో అక్షయ ప్రథమ స్థానం



సాధించి మాక్ అసెంబ్లీకి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీవీ నాగేశ్వరరావు, డీవైఈవో పద్మారాణి, మండల విద్యాశాఖ అధికారి సాగర్ విద్యార్థిని అభినందించారు.

స్వదేశీ వస్తువులనే కొనండి : ఆర్‌కె

ప్రజాశక్తి-గుడివాడ : విదేశీ వస్తువులు వద్దు స్వదేశీ వస్తువులు ముద్దు అనే పిలుపుతో పట్టణంలో బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె) ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ ఆత్మనిర్బర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మన దేశ ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలు మేరకు ప్రతి ఇంట స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలన్నారు. స్వదేశీ నినాదంతో కూడిన స్టిక్కర్లు సంతకాలు సేకరించి స్వదేశీ వస్తువులను వినియోగిస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. మనదేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహించాలని కోరారు.

పారదర్శకంగా నష్టాన్ని నమోదు చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: తుపాను వల్ల దెబ్బతిన్న పంట నష్టాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ చేశారు. చండ్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి పైరు ఎక్కువ శాతం దెబ్బతిందని, అరటి, బొప్పాయి, కంద, పసుపు, చెరుకు రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు పడిపోయిన పైర్లకే నష్టపరిహారం రాయాలని ఆదేశాలు ఇవ్వడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ప్రభుత్వం షరతులు సడలించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, నాయకులు మల్లుపెద్ది బోసు, కొర్రపాటి ముఖర్జీ, దాసరి గోపాలకృష్ణ, గోగినేని రత్తయ్య పాల్గొన్నారు.

ఎఐతో న్యాయవాద వృత్తి శులభతరం

బిబిఎ అధ్యక్షులు బాషా



ప్రజాశక్తి-విజయవాడ : మనిషి మేధస్సుతోపాటు ఎఐ పోటీ పడుతుందని బెజవాడ బార్ అధ్యక్షులు ఎకె బాషా తెలిపారు. కెఎల్‌యు ప్రొఫెసర్ హరి కిరణ్‌వేగితో ది బెజవాడ బార్ అసోసియేషన్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఎఐఎల్‌యు) సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్ లీగల్ ప్రాక్టీస్ అనే అంశంపై మంగళవారం బెజవాడ బార్ అసోసియేషన్ హాల్‌లో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎకె బాషా మాట్లాడుతూ ఎఐ వచ్చిన తరువాత అన్ని సులభతరం అయ్యాయని, మనిషి మేధస్సుతో పాటు ఎఐ పోటీ పడుతోందని తెలిపారు. దీనిని ఉపయోగించి మన పని ఎంతో మెరుగుగా చేసుకోవచ్చన్నారు. అంతేకాకుండా దీని వలన వచ్చే దుష్ప్రయోజనాలను కూడా మనం నివారించవచ్చని తెలిపారు. ఏఐని మంచికి ఉపయోగిస్తే చాలా ప్రయోజనాలు ఉన్నాయని, అలానే చెడుకు ఉపయోగిస్తే దుష్ప్రయోజనాలు కూడా కలుగుతాయన్నారు. ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏఐ అనేది న్యాయవాద వృత్తికి ఎంతో దోహదపడుతుందని, అంతకు ముందు ఒక జడ్జిమెంట్ కావాలంటే దానిని వెతకడం కోసం ఎన్నో రోజులు పెట్టేదని ఇప్పుడు ఈ ఏఐలో నిమిషాల్లో జడ్జిమెంట్లు మనకి వచ్చేస్తున్నాయని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. దీనిని ఉపయోగించి జూనియర్ న్యాయవాదులు త్వరగా సబ్జెక్టుని నేర్చుకోవచ్చని తెలియజేశారు. ప్రొఫెసర్ హరికిరణ్ వేగి ఏఐ గురించి విశ్లేషించారు. నేటి సమాజంలో దాని వలన ఉపయోగాలు, ఎదురయ్యే సమస్యలపై వివరించారు.

సంక్షేమ పథకాల గురించి తెలపాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటుగా చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఆదేశించారు. మంగళవారం ఉదయం 7వ డివిజన్ రావిచెట్టు సెంటర్ ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొండ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి పనుల గురించి కొండ ప్రాంతాల్లో నివాసితులకు తెలియజేయాలన్నారు. స్థానికులతో మాట్లాడే సమయంలో వారు తెలియజేసిన సమస్యలను నమోదు చేసుకుని వాటిని తన దృష్టికి తీసుకురావాలని, వాటి తీవ్రతను బట్టి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొప్పన భవకుమార్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ పోటీలు



ప్రజాశక్తి-విస్సన్నపేట : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం విసన్న పేట మండల స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెకుముకి సైన్స్ పోటీలు వికాస్ టెక్నో స్కూల్లో నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక విసన్నపేట మండల అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రభుత్వ పాఠశాల తరపున వేమిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టీం ఉషారాణి, అభిషేక్ ఎడ్వర్డ్, కృష్ణ వివేక్ ప్రథమ బహుమతి పొందారు. ప్రవేట్ పాఠశాలలో వికాస్ టీం ప్రథమ స్థానాన్ని, శ్రీశ్రీ విద్యార్థుల టీం ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జెవివి విస్సన్నపేట మండల అధ్యక్షులు ఎం గోపాల్ నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. విజేతలను హెచ్ఎం పి రవికుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జెవివి విస్సన్నపేట మండల ప్రధాన కార్యదర్శి రామారావు, వికాస్, శ్రీశ్రీ, సిద్ధార్థ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

20న ధర్నాను విజయవంతం చేయాలి

● బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నేతలు



ప్రజాశక్తి-విజయవాడ : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20న విజయవాడ ధర్నా చౌక్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిసుతన్నామని, ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న భవన నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి నరసింహారావు, పి.అప్పారావు పిలుపునిచ్చారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు, అప్పారావు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా కూటమి ప్రభుత్వం దగా చేస్తుందని దుయ్యబట్టారు. నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పనిచేయించి పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. మెమో 1214 సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. భవన నిర్మాణరంగంలో పనిచేసే కార్మికులకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తక్షణమే కూటమి ప్రభుత్వం, లేబర్ అధికారులు స్పందించి సంక్షేమ బోర్డు ను పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని, లేబర్ అధికారులను కోరారు. సమావేశంలో యూనియన్ నేతలు యం.బాబురావు, సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, బి.వి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ స్టేడియం పరిశీలన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఇందిరా గాంధీ స్టేడియాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎంపీ కేశినేని శివనాథ్ నడుం బిగించారు. మంగళవారం శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ అంకం చౌదరి, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజుతో కలిసి స్టేడియాన్ని పరిశీ లించారు. స్టేడియంలో కల్పించాల్సిన మౌలిక వసతులు, ఆధునిక సదు పాయాలు ఏర్పాటు గురించి వారితో చర్చించారు. ఇందుకు సంబంధించిన నివేదికలు త్వరగా తయారు చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం వి.ఎం.సిలో నగరంలోని స్టేడియాల ఆధునీకరణ పనులపై జరిగిన సమీక్షా సమావేశం తర్వాత స్టేడియాన్ని పరిశీలించారు.



విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలి


ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఆకాంక్షతో చెకుముకి సైన్స్ సంబరాలు పేరిట చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్ అన్నారు. ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ జకీర్ హుస్సేన్ కళాశాలలో జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎలమందయ్య అధ్యక్షతన మంగళవారం చెకుముకి సైన్స్ పోటీలు జరిగాయి. ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, తృతీయ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో కొండపల్లి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ విద్యార్థులు నిలిచారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రథమ, తృతీయ స్థానాల్లో డిఎవి పబ్లిక్ స్కూల్ నిలవగా, ద్వితీయ స్థానంలో కొండపల్లి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి క్రమశిక్షణ, పట్టుదల అవసరం అన్నారు. జకీర్ హుస్సేన్ కళాశాల కరస్పాండెంట్ నజీబ్ పాషా మాట్లాడుతూ సైన్స్ సంబరాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన, పోటీ తత్వం పెరుగుతుందని తెలిపారు.

ప్రపంచ స్థాయి సౌకర్యాలతో శ్రీనిధి 'విశ్వం'

● శ్రీనిధి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లిపెద్ది శివ



విజయవాడ : ప్రపంచ స్థాయి సౌకర్యాలతో విజయవాడ కంర్రికలో 69 ఎకరాల మెగా గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు శ్రీనిధి "విశ్వం"ను ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్నట్లు శ్రీనిధి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లిపెద్ది శివ తెలిపారు. సొంతిల్లు.. ఇది ప్రతి ఒక్కరి కల... రాజధాని అమరావతి, విజయవాడలో సొంతిల్లు కొనుక్కోవాలను కుంటున్న వారిలో ఎన్నో సందేహాలు వ్యక్తమవుతు న్నాయని తెలిపారు. అమరావతి పరిసరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంటోందని, ఇటువంటి సమయంలో ఇంటిని ఇప్పుడు కొనడం మంచిదేనా? కొన్నాళ్లు వేచిచూడాలా? మున్ముందు ధరలు పెరుగుతాయా? తగ్గుతాయా? ఇలా ఇంటి కొనుగోలుదారుల్లో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయని, ఇల్లు కొనుక్కోవాలనుకుంటే మాత్రం వెంటనే ఆ పని చేయాలని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ శ్రీనిధి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లిపెద్ది శివ తెలిపారు. విజయవాడ నగరం భవిష్యత్తులో మహానగరంగా అభివృద్ధి చెందేందుకు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కింద విజయవాడ సమీపంలోని ఇతర గ్రామాలు కూడా అభివృద్ధిలో భాగస్వామ్యమయ్యాయని తెలిపారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాలు కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగరం దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెంది రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటిగా పేరు సంపాదించుకుంటోందని తెలిపారు.



రాజధాని ప్రాంతానికి దగ్గరలో ఉండటం వలన, విజయవాడ రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టడం లాభదాయకమని వెల్లడించారు.

క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సిఆర్‌డిఎ) కింద విజయవాడ సమీపంలోని గ్రామాలు అభివృద్ధిలో భాగం కానున్నాయని, విజయవాడలో రాబోయే రోజుల్లో గృహ నిర్మాణానికి, కార్యాలయాలకు, ఆతిథ్య రంగం, రిటైల్ రంగాల్లోని నిర్మాణాలకు, వీటికి అవసరమైన భూములకు డిమాండ్ పెరుగుతుందని ఆయన చెప్పారు. నిర్మాణ రంగంలో ఇంటి ధరలు ఎప్పటికప్పుడు పెరగడమే కాని తగ్గడం ఉండదని, అందువల్ల తక్షణమే సొంతిల్లు కావాలనుకునే వారికి, ఇళ్ల స్థలం కొనుగోలు చేయాలనుకునే వారికి శ్రీ నిధి" విశ్వం" ఖచ్చితంగా ఒక గొప్ప వరమని తెలిపారు.

విజయవాడలో పలు నిర్మాణాత్మక ప్రాజెక్టులు దిగ్విజయంగా పూర్తి చేసి, 13 సంవత్సరాలు రియల్ ఎస్టేట్ వ్యాపార అనుభవంతో ఇప్పుడు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సింగ్ నగర్ దగ్గరలో గల కంర్రిక వద్ద వెస్ట్ బైపాస్‌కు అనుకొని 69 ఎకరాల మెగా గేటెడ్ కమ్యూనిటీ ఎపి సిఆర్‌డిఎ ప్రపోజ్ లేఅవుట్ ప్రాజెక్టు శ్రీనిధి" విశ్వం"ను ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో, అత్యాధునిక సదుపాయాలతో మెగా గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ "విశ్వం" పేరుతో హౌసింగ్, అపార్ట్మెంట్స్, ఓపెన్ ప్లాట్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రాజధాని అమరావతికి కేవలం 10 నిమిషాల దూరంలో, గన్నవరం విమానాశ్రయానికి, విజయవాడ రైల్వే స్టేషన్‌కు కేవలం 15 నిమిషాల దూరంలో ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ వెస్ట్ బైపాస్ అనుకోని – గొప్ప కనెక్టివిటీతో ప్రముఖ స్థానం సంపాదించుకుంటుందన్నారు. వివంసి పరిమితుల కింద – సురక్షితమైన నిర్మాణం, సురక్షితమైన పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, సిఆర్‌డిఎ ప్రతిపాదించబడిన లేఅవుట్లు, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్లాట్లు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పచ్చని పరిసరాలతో నూరు శాతం వాస్తు–అనుకూల ప్లాట్లు, క్లియర్ టైటిల్, అప్రూవల్ ఉన్నట్లు తెలిపారు.

ప్రాజెక్ట్ విశిష్టతలు: చుట్టూ కాంపౌండ్ వాల్, ఒవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సదుపాయం, 60, 40, 33 వెడల్పు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సౌకర్యం, సోలార్ ఫైన్సింగ్, విద్యుత్ సదుపాయం, అవెన్యూ ప్లాంటేషన్, ప్రీమియం విల్లా అపార్ట్మెంట్ సదుపాయాలు ఉన్నాయన్నారు. శ్రీనిధి విశ్వంలో ప్రతి సౌకర్యం సమతుల్యమైన, పూర్తి జీవనశైలిని అందించేలా రూపొందించబడ్డాయన్నారు. ఈ కమ్యూనిటీలో చిరస్మరణీయ సమావేశాల కోసం విశాలమైన ఫంక్షన్ హాల్, రిఫ్రెష్ పొందటానికి స్విమ్మింగ్ పూల్, చురుకుగా, ఆరోగ్యంగా ఉండటానికి జిమ్ సౌకర్యాలు ఉన్నాయన్నారు. రోజువారీ నిత్యావసరాలకు అనుకూలమైన సూపర్ మార్కెట్ సౌకర్యం, వాకింగ్ ట్రాక్‌లు, పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలం రోజువారీ జీవితంలో గొప్ప ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు.

క్రీడా ప్రియులు షటిల్ కోర్టు, నెట్ క్రికెట్ జోన్‌ను ఆస్వాదించవచ్చన్నారు. 24/7 భద్రత ఏర్పాట్లు కొనుగోలుదారులకు మనశ్శాంతిని ఇస్తాయన్నారు. ప్రధానంగా విశ్రాంతి, ఆరోగ్యం, కమ్యూనిటీ జీవనం కోసం నివాసితులను ఒకచోట చేర్చే ప్రత్యేకమైన క్లబ్‌హౌస్‌లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

విజయవాడ నగర ప్రజలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా మరో 2 నూతన ప్రాజెక్టులను అతి త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. మీ కలల ఇంటిని నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారా? భవిష్యత్తు కోసం పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే శ్రీనిధి 'విశ్వం'మీకు అత్యున్నత స్థాయి ప్రమాణాలతో దీర్ఘకాలిక వృద్ధిని అందిస్తుందని, నగరవాసులకు ఇది ఒక గొప్ప సదవకాశమని తెలియజేశారు. మా వెంచర్‌లో ప్లాట్ కొనుగోలు దారులకు బ్యాంక్ లోన్ సౌకర్యం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు విజయవాడ, పుష్ప హోటల్ సెంటర్ వద్ద గల తమ ప్రధాన కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

పంట నష్టపరిహారం కోసం పోరాడతాం

- వైసిపి అధినేత జగన్
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన



జగన్‌ను వరి కంకులు చూపుతున్న రైతులు, జాతీయ రహదారిపై నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్, అర్బన్, పామర్రు, ఉయ్యూరు, కంకిపాడు, పమిడిముక్కల, మొవ్వ

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృష్ణాజిల్లాలో మంగళవారం పర్యటించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పెనమలూరు, పెడన, పామర్రు, మచిలీపట్నం నియోజకవర్గాల్లో జగన్ పర్యటన సాగింది. ఉయ్యూరు మండలంలో ఆకునూరు, గండిగుంట గ్రామాల వద్ద పాడైపోయిన వరి కంకులను రైతులు జగన్‌కు చూపించారు. పామర్రు మండలంలోని బల్లిపర్రు గ్రామం వద్ద, నిడుమోలులో, మచిలీపట్నం రామరాజుపాలెం రోడ్డు వద్ద, పమిడిముక్కల మండలంలోని గోపువానిపాలెం వద్ద జగన్ మాట్లాడారు. గూడూరు మండలంలోని రామరాజుపాలెం, మచిలీపట్నం మండలంలోని సీతారామపురం, బివి తోట, ఎస్ఎన్ గొల్లపాలెం గ్రామాల్లో తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో జగన్ పర్యటించారు. రామరాజుపాలెం గ్రామంలో పరిశే బాలయ్య, ఒడుబోయిన బ్రహ్మకృష్ణ, వరసా శ్రీనివాసరావు రైతులకు చెందిన పొలాల్లో నేలకొరిగిన వరి పంటలను పరిశీలించారు. రైతులు ఎంత పెట్టుబడి పెట్టారు, ఏ మేర నష్టపోయారు అనే విషయాలను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జగన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పంట బీమా రద్దు చేయడమే రైతుల దుస్థితికి ప్రధాన కారణమని, పంట నష్టపరిహారం కోసం పోరాడదామని అన్నారు. గత బకాయి రూ.600 కోట్లు సహ పంట బీమా మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించి, రాబోయే రబీ సీజన్‌కు ప్రీమియం చెల్లింపులు ప్రారంభించాలని అన్నారు. ఎన్యూమరేషన్ సరిగా జరగలేదని, తొందరపాటులో పూర్తి చేశారని విమర్శించారు. అలాగే పంట బీమా తీసుకున్న రైతుల నుండి వరి కొనుగోలు చేయబోమనే షరతులు పెట్టడం, 15 లక్షల ఎకరాల నష్టాన్ని తక్కువగా చూపి పరిహారం తప్పించుకునే ప్రయత్నం చేశారని చెప్పారు. రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో చంద్రబాబు గగనతల సర్వే చేసి లండన్‌కు వెళ్లిపోతారని, ఆయన కుమారుడు ముంబైలో క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్లిపోతారని విమర్శించారు. ఈ 18 నెలల కాలంలో 16 ప్రకృతి విపత్తులు, తుపాన్లు, భారీ వర్షాలు, ఎండలతో రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన రూ.20 వేలు ఇన్‌పుట్ సబ్సిడీని చెల్లించలేదని, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చిందని జగన్ పేర్కొన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ పేరుతో సంవత్సరానికి 20 వేల రూపాయలు పంట సాయం ఇస్తానన్న ప్రభుత్వం రెండేళ్లలో 40 వేలు ఇవ్వాల్సింది పోయి అరకొరగా ఐదు వేలు ఇచ్చి సరిపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు పంట నష్టాన్ని కూడా తగ్గించి చూపే ప్రయత్నం జరుగుతోందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో మొత్తం రూ.7,800 కోట్లు రైతుల ప్రయోజనాల కోసం ఖర్చు పెట్టామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పేర్ని వెంకట్రామయ్య, కొడాలి నాని, జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక, వల్లభనేని వంశీ మోహన్, పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఉప్పాల రాము, కైలే అనిల్ కుమార్, పాలడుగు రాంప్రసాద్, పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, సర్పంచ్ కోట మణిరాజ్, యారాసాయి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా ట్రాఫిక్ జామ్

జగన్ కాన్వాయ్ కారణంగా పెనమలూరులో భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. బందరు రోడ్డులో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద జగన్ కాన్వాయ్‌లోని వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఉయ్యూరులోనూ పలుచోట్ల ట్రాఫిక్‌జామ్ అయింది. పెనమలూరులో డీజే ఏర్పాటు చేయగా అనుమతి లేదని పోలీసులు దాన్ని తీయించారు. దీంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని నేతలకు పోలీసులు సూచించారు.

సిఎం సహాయ నిధి పంపిణీ



ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ముగ్గురు రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసీలను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** నియోజకవర్గ పరిధిలోని 49 మంది లబ్దిదారులకు రూ.30,34,948 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బాధితులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం కోరుతూ వినతి

ప్రజాశక్తి-ఉంగుటూరు (బాపులపాడు): మొంథా తుపాను వల్ల బాపులపాడు మండలంలోని వివిధ గ్రామాలలో వరి, కూరగాయలు, మినుము పంటలు తీవ్రంగా నష్టపోయాయని, ఈ పంటలను అధికారులు పరిశీలించి, నష్టం అంచనా వేసి, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖాధికారి రంగనాథబాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి తోట సాంబశివరావు, నాయకులు బేత శ్రీనివాసరావు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో తనిఖీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అస్సిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి యుగంధర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అవుట్ పేషెంట్ సేవలు ఏ రకం అందుచున్నవి, వైద్య పరీక్షలు చేసే లేబొరేటరీ, ఫార్మసీని పరిశీలించారు. అనంతరం ఆశ మీటింగ్‌లో పాల్గొని వివిధ విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రేమ్ చంద్, వైద్యాధికారులు ఎం.యశస్వినీ, టి.ప్రవీణ, హనుమంతు, అనురాధ, సైదాబీ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



ప్రజాశక్తి-మొవ్వ: మండలంలోని కాజ, మొవ్వ, భట్లపెనుమర్రు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ నవీన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలోని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు సమయానికి తేమ పరిశీలన యంత్రం, సంచులు, ఎలక్ట్రానిక్ కాటా, రిజిస్టర్లు సిద్ధం చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా మొవ్వ మండలంలో వరి సాగుపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు సేకరించారు. అలాగే రైతు సేవా కేంద్రాల నిర్వాహకులైన గ్రామ వ్యవసాయ సహాయకులకు కూడా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.మస్తాన్, ఏడిఏ ఎస్.శ్యామల, ఏవో బి.సురేష్‌బాబు నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి-గుడివాడ: జగన్నాథపురంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక పవిత్రోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు మాట్లాడుతూ బుధవారం 108 కలశములతో పంచామృత అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు నిమ్మగడ్డ కష్టారావు, చందు శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, కొడాలి విజయలక్ష్మి పాల్గొన్నారు.

బిసి సంఘం ఉపాధ్యక్షునిగా లక్ష్మణస్వామి

ప్రజాశక్తి-మోపిదేవి: బీసీ సంఘం అవనిగడ్డ నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా మోపిదేవి లంక గ్రామానికి చెందిన బల్లా లక్ష్మణస్వామిని నియమించినట్లుబీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లా ఫణిబాబు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా బీసీ సంఘం అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నియోజకవర్గ అధ్యక్షులు లంకె యుగంధర్‌రావు ఆధ్వర్యంలో లక్ష్మణస్వామిని నియమించినట్లు తెలిపారు.



మోపిదేవిలో జవహర్ పర్యటన

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని,పెదకళ్లేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారిని దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్ లాల్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆయా ఆలయాలు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పాల్గొన్నారు.

మీకోసం అర్జీలను సత్వరం పరిష్కరించాలి

ప్రజాశక్తి-మొవ్వ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాల కోసం వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని సివిల్ సప్లైస్ విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ పోతురాజు ఆదేశించారు. మంగళవారం ఆయన మొవ్వ మండల తాసిల్దార్ కార్యాలయం నుంచి అర్జీదారులకు ఫోన్ చేసి వివరాలను సేకరించారు. అధికారుల నుంచి పాస్ పుస్తకాల విషయంలో ఏమైనా ఇబ్బందులు వచ్చినాయా? డబ్బులు అడిగారా? తీసుకున్నారా? అంటూ వివరాలు సేకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలని, ఈ విషయంలో కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారని స్థానిక అధికారులని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కిషోర్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహనరావు పాల్గొన్నారు.

యువత నైపుణ్యాన్ని పెంచుకోవాలి





ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: యువత తమలో ఉన్న నైపుణ్యాన్ని మెరుగుపర్చుకుని అభివృద్ధి చెందాలని ఎస్‌వైకే జిల్లా అధికారి సురేంద్రబాబు అన్నారు. స్టెప్, క్రిష్, జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కే.మధుభూషణం మాట్లాడుతూ విద్యతో పాటుగా యువజన సర్వీసుల శాఖ ద్వారా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో యువత పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహం నింపవచ్చన్నారు. ముఖ్య కార్యనిర్వహణాధికారి యు.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రథమ బహుమతి పొందిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుతారని తెలిపారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లతో పాటు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకర రాము, కె.రమేష్, మొహమ్మద్ బాజీ, డి.సుబ్బారావు, ఎన్.అభిజ్ఞాన్ పాల్గొన్నారు.

అవుట్‌ఫాల్ స్లూయిజ్ల పునర్నిర్మాణం : మండలి



బాధితులకు నగదు అందజేస్తున్న బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-కోడూరు: మొంథా తుఫాన్ అనంతర పరిస్థితిపై కోడూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన ఔట్ ఫాల్ స్లూయిజుల నిర్మాణానికి తాము రూపొందించిన అంచనాలను ప్రభుత్వం తాజాగా రివైజ్ చేసి నూతన అంచనాలు వేయిస్తున్నట్లు తెలిపారు. పెరిగిన సముద్ర మట్టాలకు అనుగుణంగా ఔట్ ఫాల్ స్లూయిజులను పునర్నిర్మాణం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కేవలం తీర గ్రామాల్లో ఐదు వేల ఎకరాలను సాగులోకి తేవటమే లక్ష్యంగా కాకుండా ప్రవృతి విపత్తుల సమయంలో తీరానికి రక్షణ కల్పించేలా ఔట్‌ఫాల్ స్లూయిజులను పునర్నిర్మిస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో కరకట్టల సమగ్ర అభివృద్ధికి రూ.5 వేల కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్యుత్ శాఖకు అపార నష్టం వాటిల్లిందని, మందపాకల లైనులో ఏకంగా 400 విద్యుత్ స్తంభాలు పడిపోయాయన్నారు. విద్యుత్ సమస్య పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పంచాయతీరాజ్ రోడ్ల నష్టం గురించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 765 మంది రైతులకు 730 ఎకరాల్లో పంట నష్టం నమోదు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అనంతరం పునరావాస కేంద్రాల్లో ఉండి బ్యాంకు ఖాతాలు లేక ప్రభుత్వ సహాయం అందుకోని 83 మందికి నగదు అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సుధాప్రవీణ్, తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి, ఎస్ఐ చాణక్య పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: మొంథా తుఫాన్ కారణంగా జీవనోపాధిని కోల్పోయిన మత్స్య కారులను ఆదు కోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్య కార కుటుంబాలకు నిత్యా వసర సరుకుల పంపిణీ కార్యక్రమన్ని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం



చేపట్టింది. అందులో భాగంగా కొండపల్లి మునిసిపాలిటీ లోని 620 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఫెర్రీలో కొండపల్లి మునిసిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, మండల తహాశీల్దార్ వై.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ ఎలాంటి విపత్తులు సంభవించినా రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతంగా ఎదుర్కొని, నష్టపోయిన వారిని ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్ చనుమోలు నారాయణ, పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎపిఎన్‌జిఒ

ప్రజాశక్తి - తిరువూరు : ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎన్జీజీవోస్ అసోని యేషన్ నిరంతరం పోరాడు తుందని అసోసియేషన్ పశ్చిమ కృష్ణా జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ అన్నారు. తిరువూరు, ఏ.కొండూరు మండలాల్లో ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఏ.కొండూరు గ్రామ సచివాలయ సర్వేయర్లకు, తిరువూరు మండలం రోలుపడి గ్రామ సచివాలయ ఉద్యోగులతో అసోసియేషన్ సభ్యత్వం చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు అందరూ సమిష్టిగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ అసోసియేట్ ప్రెసిడెంట్ కమిటీ రాజశేఖర్, తిరువూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు మాతంగి ప్రకాష్ బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దద్దనాల రాంబా బు, సభ్యులు నూతక్కి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

చెకిముకి సైన్స్ పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - ఏ కొండూరు : మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకిముకి సైన్స్ పోటీలు మంగళవారం జెవివి ఆధ్వర్యంలో జరిగాయి. ప్రభుత్వ,



ప్రయివేటు పాఠశాల నుండి మొత్తం 12 గ్రూపులు పాల్గొన్నాయి. ప్రభుత్వ పాఠశాల విభాగంలో కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి స్థానం, రామ చంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. ప్రయివేట్ పాఠశాల విభాగంలో గ్రేస్ పాఠశాల మొదటి స్థానం, హెూలీ క్రాస్ స్కూల్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి. మండల విద్యా శాఖాధికారి కేశవరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆదిశేషు, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, మండల అధ్యక్షులు వంశీ, మండల ప్రధాన కార్యదర్శి రామ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రవీంద్రబాబు పాల్గొన్నారు.

మోడీ విధానాలపై పోరాడదాం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కంచికచర్ల : అమెరికా సుంకాలపై ఎస్ఎఫ్ఐ కంచికచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ జూనియర్, కెవి పారా మెడికల్ కళాశాలలో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ పాల్గొని మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం భారతదేశంతో సహా ప్రపంచ దేశాలన్నిటిపైన తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. మన దేశంలో వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేయటంతో పాటు,.పారిశ్రామికోత్పత్తిని దెబ్బతీసే విధంగా అమెరికా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మొత్తం ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేసుందని, మన రాష్ట్రంలో టెక్స్‌టైల్, గార్మెంట్, పట్టు వంటి రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయన్నారు. దానితో ఉద్యోగులు, కార్మికులు, మరోవైపు రైతాంగం రోడ్డునపడే పరిస్థితి. నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని ఎదుర్కొని మన దేశ ప్రయోజనాలు కాపాడుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను అందిపుచ్చుకోవలసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ట్రంప్



అడుగులకు మడుగులొత్తే లొంగుబాటు వైఖరిని ప్రదర్శిస్తోందన్నారు. మన దేశ సార్వభౌమత్వానికి ముప్పు కలిగించే అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు, దేశ ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోపీనాయక్,ఎన్టీఆర్ కాలేజీ అధ్యక్ష కార్యదర్శులు దీపిక,వరలక్ష్మి, తులసి,ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ భవనంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయిలో మంగళవారం జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల నుండి 9 గ్రూపులు, ప్రయివేటు పాఠశాలల నుండి 17 గ్రూపులు మొత్తం 26 గ్రూపులకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా జనవిజ్ఞానవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ వి.రవీంద్ర హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలని, సైన్స్ పట్ల అభిరుచి పెంచుకోవాలని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సంబరాలలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మొదటి రెండు స్థానాలు తిరువూరు జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు, మూడవ స్థానం ముష్టికుంట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రయివేటు పాఠశాలల విభాగంలో మొదటి స్థానం శ్రీనిధి పాఠశాల, రెండవ, మూడవ స్థానాలు నాగార్జున పాఠశాల విద్యార్థులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెవివి సభ్యులు ఎం.హరికృష్ణ, పి.శీనయ్య, ఎం.సుధాకర్, సుభాని, ఉషా రాణి, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు సత్కారం

ప్రజాశక్తి-గంపలగూడెం: మొంథా తుఫాన్ నేపథ్యంలో గంపలగూడెం తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి అందించిన సేవలకు గానూ సిఎం చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రాజకుమారిని గంపలగూడెం మండల పిఆర్‌టియు (ఉపాధ్యాయ శాఖ) మంగళవారం సత్కరించింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బూరుపిగు జమలయ్య, రాష్ట్ర కౌన్సిలర్ బండి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు నల్గొండ నరసింహారావు, కార్యవర్గ సభ్యులు చిన్నంశెట్టి మోహన్ రావు, మడిపల్లి వీరబాబు, సత్కరించిన వారిలోఉన్నారు.

సచివాలయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - తిరువూరు : స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని పర్యావరణ కార్యదర్శులకు, ప్రజా ఆరోగ్య కార్యదర్శకులకు, శానిటరీ మేస్త్రీలకు, వివిధ విభాగాల కార్యదర్శులకు కౌన్సిల్ సమావేశం మందిరంలో ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలనపై శిక్షణా తరగతులు మంగళవారం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ శిక్షకులు వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, కరుణాకర్, హరీష్, నాయక్, గోపి, విశాల్ శిక్షణ ఇచ్చారు. ప్రతి ఉద్యోగి తమ సామర్థ్యాలను స్వచ్ఛతపై ఎల్లవేళలా మెరుగుపరుచుకోవాలన్నారు. విజయవాడ నుండి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి ఆన్‌లైన్‌లో కార్యదర్శులకు స్వచ్ఛభారత్, స్వచ్ఛ తిరువూరు కోసం దిశా నిర్దేశం చేశారు.

జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు



శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో జరగబోతున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంగళవారం శ్రీరాం రాజగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ వంటి అర్హతలు కలిగిన అభ్యర్థులందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ జాబ్ మేళా పట్టణంలోని జేఆర్సి కళాశాలలో నవంబర్ 21న ఉదయం 9 గంటలకు జరుగుతుందని, పూర్తి వివరాలు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ అధికారిక ప్రకటనల్లో అందుబాటులో ఉంటాయని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు కిరణ్, మోహన్, కోఆర్డినేటర్ రామ తులసి, లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ తంగేళ్ల వెంకటేశ్వర రాజు, డి.సి.కెనాల్ వైస్ చైర్మన్ నారాయణరావు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు వితరణ

ప్రజాశక్తి-మైలవరం : విద్యావేత్త, పముఖ పారిశ్రామికవేత్త, మోస్ట్ గౌరవ అధ్యక్షులు దాతలు కాటంనేని వెంకటేశ్వరరావు సహకారంతో మోస్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక మాదాల బుల్లయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు అవసరమైన 30 కుర్చీలను మంగళవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఆర్థిక అసమానతలు దూరమవుతాయని తెలిపారు. పేద విద్యార్థుల చదువునకు సహకరించేందుకు మోస్ట్ ట్రస్ట్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మోస్ట్ ఉపాధ్యక్షులు అడుసుమిల్లి విఠల్ బాబు, కోశాధికారి అమీర్ హంజా, మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ, కార్యదర్శి జూలకంటి ప్రసాద్, స్కూల్ ఛైర్మన్ మైక్ బాబురావు, హెచ్ఎం వై.రాజశేఖర్, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల : గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు గ్రామానికి చెందిన కామా ముత్యాలరావు (46) తన ఇంటి వద్ద పచారి దుకాణం నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు కంచికచర్ల వచ్చి తన దుకాణానికి కావాల్సిన సరుకులు తీసుకొని వెళుతుంటాడు. అందులో భాగంగానే మంగళవారం కంచికచర్ల వచ్చి సరుకులు కొనుగోలు చేసి చిలుకూరు స్కూటీపై తిరిగి వెళుతుండగా కాళికామాత టెంపుల్ దగ్గరకు వచ్చేసరికి అదే మార్గంలో వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ముత్యాలరావు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



సిజెఐపై దాడి చేసిన వ్యక్తిని శిక్షించాలని నిరసన

ప్రజాశకి- విస్సన్నపేట : భారతదేశ అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై న్యాయవాది పాదరక్ష విసిరి అవమాన పరచినందుకు నిరసనగా విస్సన్నపేట స్థానిక అంబేద్కర్ సెంటర్ కూడలిలో మంగళవారం బహుజన ఐక్యవేదిక సభ్యులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొండా రాజకుమార్, గొర్రె లాజర్, ముంగ జయరాజు, తదితరులు పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - తిరువూరు : వైసిపి నాయకులు, కార్యకర్తలు తిరువూరు నగర పంచాయతీ 18వ వార్డులో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ సెంటర్‌లో గృహాలు, దుకాణాలు వద్దకు వెళ్లి ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కాలేజీలు నిర్వహణ కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్వహణతో పేద, బడుగు ,బలహీన వర్గాల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చాలమాల సత్య నారాయణ, నాయ కులు యరపోతు వరలక్ష్మీ, పి.సుధారాణి, ప్రకాష్ రెడ్డి, షేక్ జాకీర్ భాయ్, గుమ్మా పాపారావు, అంజన కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ విస్తరణ పనులు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనులు వేగవంతం చేసి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన గన్నవరం విమానాశ్రయం విశిష్ట అతిథుల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎయిర్ పోర్టు, రెవెన్యూ, పంచాయత్ రాజ్, ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్డబ్ల్యూఎస్, రహదారులు భవనాలు తదితర శాఖల అధికారులతో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనుల పురోగతి, సమస్యలపై సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నిర్మాణం, సీలింగ్, ఎలివేషన్ పనులు, వాహనాల పార్కింగ్ ఏరియా, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల


పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు, భూసేకరణ సమస్యలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు అవసరమైన పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించాలన్నారు. అదేవిధంగా విమానాశ్రయ విస్తరణలో భాగంగా నెలకొన్న భూ సమస్యలు, కోర్టు వివాదాలు, ఏలూరు కాల్వపై వంతెన నిర్మాణం, రైతులకు పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో గన్నవరం విమానాశ్రయ జనరల్ మేనేజర్ రామాచారి, డైరెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం, గన్నవరం తహసీల్దార్ శివయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేశ్వరరావు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన న్యాయ విద్యార్థులు

ప్రజాశక్తి-కంకిపాడు

వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయ కళాశాల విద్యార్థులు నేషనల్ సోషల్ స్కీమ్‌లో భాగంగా కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో విజిలెన్స్ డివిజన్ డైరెక్టర్ తుమ్మలపల్లి హరికృష్ణ, ఆసుపత్రి చైర్‌పర్సన్ బోయిన రోహిణికుమారి సమక్షంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్లు కిషోర్, రాజా, ప్రోగ్రాం ఆఫీసర్ పాండురంగ, నిర్వాహకుడు యర్రపోతు రామకృష్ణ, కాకుమాను రమేష్ పాల్గొన్నారు.

దోకిపర్రు ఆలయాన్ని సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని దోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించి స్వామివారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.లోకరాజు, ఆర్ఐ హనుమంతరావు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా నష్టం అంచనా

ప్రజాశక్తి-చల్లపల్లి

తుపాను కారణంగా పంట నష్టం అంచానాలను ప్రభుత్వ ఉన్నతధికారుల ఉత్తర్వులు ప్రకారం పడిపోయిన, నీటిలో మునిగి 33 శాతం కన్నా ఎక్కువ నష్టం జరిగిన ప్రతి పొలాన్ని ఎన్యుమరేషన్ చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకృష్ణ మంగళవారం తెలిపారు. క్షేత్ర పరిశీలనలో పంట నష్టపోయిన రైతుల పేర్లను ఆయా రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించటానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిలబడి ఉన్న వరి పంటపై రైతులు వ్యక్తం చేస్తున్న ఆందోళన గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి చల్లపల్లి మండలం ఆముదార్లంక కూటమి నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండవ లక్ష్మీనరసయ్య, గోరకపూడి పాములు, కొరకపూడి ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): గన్నవరం, ఉంగుటూరు మండలాల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గన్నవరంలోని స్రవంతి హైస్కూల్లో మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 17 టీమ్‌లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్రవంతి హైస్కూల్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సైన్స్ పట్ల అభిరుచిని పెంచుకోవడమే కాకుండా, రుజువు చేయబడిన విషయాలను మాత్రమే విశ్వసించే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక చెకుముకి జిల్లా కన్వీనర్ షేక్ ఇమామ్



మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడంలో ఇలాంటి సైన్స్ సంబరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

కుటుంబరావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: టిడిపి మండలాధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు జన్మదిన వేడుకలు పార్టీనాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. చినఓగిరాలలో కుటుంబరావు నివాసంలో నాయకులు, అభిమానుల మధ్య ఆయన కేక్ కట్ చేశారు. కోటేశ్వరరావు, రమేశ్, రామయ్య తదితరులు కుటుంబరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఫణికుమార్

ప్రజాశక్తి-మొవ్వ: బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మచిలీపట్నం టిడిపి సీనియర్ నాయకుడు పల్లా వజ్జులవెంకట ఫణికుమార్‌ను నియమిస్తున్నట్లు ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.సునీత మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫణి కుమార్ నియామకంపై ఆయన స్వగ్రామమైన మొవ్వపాలెంతో పాటు మొవ్వ మండలం కూచిపూడిలోని ఆయన అభిమానులు హర్షం ప్రకటించారు.

పారిశుధ్య పనులు వేగవంతం

ప్రజాశక్తి-మోపిదేవి: ఇటీవల తుపాన్ కారణంగా మండల కేంద్రమైన మోపిదేవిలో పారిశుధ్య పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. గ్రామ సర్పంచ్ నందిగం మేరిరాణి ఆధ్వర్యంలో ఇన్చార్జ్ కార్యదర్శి కొల్లిపర రామకోటేశ్వరరావు పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. తుఫాన్ కారణంగా మోపిదేవి తదితర గ్రామాల్లో పెద్దఎత్తున చెట్లువిరిగి పడిపోవడంతో చెట్లు కొమ్మలను ఎత్తి వేయడంతో పాటు డ్రైనేజీలు శుభ్రం చేశారు. గ్రామ ఉపసర్పంచ్ కోనేరు సుందర్ సింగ్, నందిగం అభిషేకరావు పనులను పరిశీలించారు.

7న గుడివాడలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 7న శుక్రవారం గుడివాడలోని కెటిఆర్ మహిళా కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల్లోపు యువత అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9848819682 , 9666654641 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): 2025-26 విద్యా సంవత్సరానికి జిల్లాలో 9, 10వ తరగతులు, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుచున్న బిసి, ఇబిసి, సంచార జాతుల కులములకు చెందిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం యశస్వి పథకం కింద ఉపకార వేతనాలు పొందుటకు దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి జి.రమేష్ తెలిపారు. ఈ నెల15వ తేదీలోపు https://scholarships.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9533400378, 6301869360, 9491751693 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

దళితులపై దాడి అమానుషం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో దళితులపై అగ్రవర్ణాల వారు చేసిన దాడిని వ్యతిరేకిస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ మాట్లాడుతూ దళితుల పంటను


నిరసన తెలుపుతున్న నాయకులు

పెత్తందారుల గొర్రెలు నాశనం చేశాయని, దీన్ని ప్రశ్నించిన దళితులపై అగ్రవర్ణాల వారు కర్రలు, కత్తులతో విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషమన్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసుల ఎదుటే మరోసారి దాడి చేశారన్నారు. దాడికి పాల్పడిన వారిపై అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని, దాడి సమయంలో చోద్యం చూస్తూ ఉన్న పోలీస్ సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, మిరప నాగేశ్వరరావు, కళ్లం రాంబాబు, రైతు సంఘం నాయకులు సూరగాని సాంబశివరావు, కైలే ఏసుదాసు, సిఐటియు నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, బెజవాడ తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ఉయ్యూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు: జేకే గోజోరియో అకాడమీ గుంటుపల్లిలో రైల్వే ఇన్స్టిట్యూట్ వేగన్ వర్క్‌షాప్ కాలనీలో ఇటీవల నిర్వహించిన 24వ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో ఉయ్యూరుకు చెందిన నివాస్ కరాటే అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి విద్యార్థులు విజయం సాధించారు. జి.సాత్విక్, ఎ.అనన్య, జి.గీతిక, జి.సౌమిన్, ఎ.భవ్య, ఎం.మనుదీప్, వై.రమ, శ్రీ దేవి, కె.వరసిద్ధిక, బి.నిఖిల్ ప్రథమస్థానం సాధించారు. విజయం సాధించిన విద్యార్థులను కోచ్ డి.శ్రీనివాస్, పలువురు ప్రముఖులు అభినందించారు.




విద్యార్థినికి పాముకాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ: నాగాయలంక మండలం కమ్మనమోల హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న కూరాకుల ఉదయలక్ష్మి మంగళవారం పాఠశాల ఆవరణలో పాముకాటుకు గురైంది. దీంతో బాలికను హుటాహుటిన అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చేర్పించారు. విషయం తెలుసుకున్న వెంటనే కూటమి నాయకులు అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఏమీ లేదని, 45 గంటల అబ్జర్వేషన్ ఉంచాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు బండే రాఘవ, పర్చూరి దుర్గాప్రసాద్, తుంగల గిరి, కమ్మిలి సుబ్రమణ్యం, కొండవీటి గోవిందు పాల్గొన్నారు.



ఎదురుమొండి సబ్‌స్టేషన్‌ను త్వరగా నిర్మించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఎదురుమండి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం త్వరగా చేపట్టాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కోరారు. ఏపీసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గం పర్యటనకు వచ్చారు. ఆయనకు 132 కెవి సబ్ స్టేషన్‌లో ఎమ్మెల్యే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనతో సమావేశమై నియోజకవర్గంలో విద్యుత్ శాఖ చేపట్టవలసిన అభివృద్ధి పనులు వివరించారు. నాగాయలంక మండలం ఎదురుమొండికి మంజూరైన నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని కోరారు. నాగాయలంక మండలం నాచుగుంట నుంచి ఈలచెట్లదిబ్బకు 11 కెవి విద్యుత్తు లైను ఏర్పాటు చేయాలని కోరారు. అవనిగడ్డ 132 కెవి, మోపిదేవి 33 కెవి సబ్ స్టేషన్ మధ్య సపరేట్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ ఆవుల మురళీకృష్ణ యాదవ్, సూపర్ డేటింగ్ ఇంజనీర్ మర్లపూడి సత్యానందం, ఉయ్యూరు డివిజనల్ కార్యాలయం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బివి సుధాకర్, టెక్నికల్ డిఈ విజయభాస్కర్ పాల్గొన్నారు.



నేషనల్ గ్రీన్ కోర్ సమన్వయకర్తగా మామిడి శ్రీనివాస్



విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ సమన్వయకర్తగా డాక్టర్ మామిడి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత ఉత్తర్వులను జిల్లా విద్యాశాఖ అధికారి యువి.సుబ్బారావు మంగళవారం డాక్టర్ మామిడి శ్రీనివాసరావుకు అందజేశారు. జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలను గ్రీన్ కోర్ పాఠశాలగా మార్చాలని, అన్ని పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించే విధంగా చూడాలని కోరారు. మామిడి శ్రీనివాసరావు నేషనల్ గ్రీన్ కోర్ సమన్వయకర్తగా ఎన్నికవ్వడం పట్ల జిల్లా సైన్స్ ఆఫీసర్ పిచ్చేశ్వరరావు, ఎకెటిపి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డిసిబి బోర్డు సెక్రటరీ ఉమర్ అలీ, ఉపాధ్యాయులు అభినందన తెలిపారు.

ఉత్సాహంగా సినీ సంగీత విభావరి



విజయవాడ : "మనసే మందిరం కల్చరల్, సోషల్ అకాడమీ" ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళా వేదికపై సినీ సంగీత విభావరి ఉత్సాహపూరితంగా సాగింది. దుర్గా నాయుడమ్మ, ఝాన్సీ, కోట వెంకటేశ్వరరెడ్డి, జయప్రభు, సింగంపల్లి వెంకటరమణ, తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, రవివర్మ,సుమలత, గౌస్, మాధవి, సునీత, జి. మంగరాజు, కొండేటి దుర్గా నాగమణి, కె. రాజ్యం (టీం లీడర్) సహా దాదాపు 30 మందికి పైగా గాయనీ గాయకులు ఆయా సినిమాల్లోని గీతాలను ఆలపించి ప్రేక్షకుల్ని ఆనందపరిచారు. కె. డేవిడ్ రాజు వ్యాఖ్యాతగా, వెంకటేష్ ట్రాక్స్ పై సహకరించారు. చిట్టిబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు.



అలరించిన విశిష్ట సాహితీ రూపకం

విజయవాడ : కార్తీక మాసం సందర్భంగా సాహితీ సంస్థ 'రసభారతి' ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక ముత్యాలంపాడు శివాలయం – రామాలయం ప్రాంగణంలో విశిష్ట సాహితీ రూపకం "హరిహరనాథ సభ" ప్రదర్శితమైంది. హరిహర స్వరూపమైన కార్తీక దామోదరునికి అత్యంత ప్రీతికరమైన ఈ కార్తీక మాసంలో–సాహిత్యంలో.. శివ కవులు, భవి కవులు (విష్ణు కవులు) ఒకే వేదికపై సంపూర్ణ భక్తి ప్రపత్తులతో ఐకమత్యంగా ఇరువురినీ తాత్పర్య సహిత పద్యాలతో, శ్లోకాలతో స్తుతించడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఈ రూపకంలో కవి పండితులు, విద్వన్మణులు ఆయా పాత్రలను రస రంజకంగా పోషించారు. చతుర్భాషావధాని డా.పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ నారదుడుగా, డా. జంధ్యాల పరదేశి బాబు శ్రీనాథ కవి సార్వభౌముడుగా, డా. గుమ్మా సాంబశివరావు ధూర్జటి కవిగా, డా. కానుకొల్లు బాలకష్ణ పుట్టపర్తి నారాయణచార్యులుగా, డా. కావూరి సత్యవతి శివకవయిత్రిగా, పింగళి వెంకట కష్ణారావు బమ్మెర పోతనగా, డా. వెలువోలు నాగరాజ్యలక్ష్మి కవయిత్రి మొల్లగా, డా. పి.వి.ఎన్.కృష్ణ శతక కవిగా, వలివేటి శివరామకృష్ణమూర్తి అన్నమాచార్యులుగా మెప్పించారు. ఈ సందర్భంగా 'రసభారతి' అధ్యక్షుడు పొన్నలూరి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సంక్షిప్త సభలో ఆలయ పాలకవర్గ అధ్యక్షులు దాట్ల వెంకట నరసింహారాజు ముఖ్య అతిథిగా, గోళ్ళ నారాయణరావు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- కలెక్టర్ జి.లక్ష్మీశ



ప్రజాశక్తి – ఇబ్రహీంపట్నం: స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళా శక్తి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వన్ ఫ్యామిలీ–వన్ ఆంత్రప్రెన్యూర్‌ను ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో మంగళవారం విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్యతో కలిసి ఆయన పర్యటించారు. ఆకాంక్షిత మండలమైన ఇబ్రహీంపట్నంలో అన్ని రంగాల్లో సమగ్రాభివద్ధికి మరిన్ని ప్రణాళికల రూపకల్పన, అమలుపై అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కాళ్లపై తాము నిలబడుతూ, మరో పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగాలని ఆకాక్షించారు. ఓ మంచి ఆలోచనను ఆచరణ సాధ్యంగా, ఆపై పారిశ్రామిక యూనిట్ ఏర్పాటు దిశగా నడిపించేందుకు సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటుపైనా చర్చించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను ఒడిసిపట్టి నైపుణ్య శిక్షణ అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో డి.శకుంతల, ఏబీపీ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



సైన్స్ పోటీల్లో రాణించిన తపోవన్ విద్యార్థులు

ప్రజాశక్తి–జగ్గయ్యపేట: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ పోటీల్లో పట్టణంలోని తపోవన్ విద్యాలయం విద్యార్థులు కే హర్షిత్, వి ఎస్మశ్రీ, వి గోపిక సాహితి బహుమతులు సాధించి జిల్లా స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాల మంగళవారం ప్రిన్సిపాల్ ఎం సుదీర్, జెవివి ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్ అభినందించారు.

9న చిన్నారులకు చిత్రకళా పోటీలు



ప్రజాశక్తి – ఎడ్యుకేషన్ : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 9న హరివిల్లు పేరుతో చిత్రకళా పోటీలు నిర్వహిస్తున్నామని ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షులు అనుమకొండ సునీల్ కుమార్ తెలిపారు. నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో మంగళవారం చిత్రకళ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ప్రజా సైన్స్ ఉద్యమ నాయకుడు అనుమకొండ సురేష్ 62వ జయంతి సందర్భంగా చిన్నారులకు రాఘవయ్య పార్కు వద్ద గల ఎం.బి.భవన్‌లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలు 9వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు జరుగుతాయని అన్నారు. పోటీలలో పాల్గొనడానికి ఎటువంటి ప్రవేశ రుసుము లేదని, ఉచిత ప్రవేశమని తెలిపారు. పోటీలు మూడు కేటగిరీలుగా జరుగుతాయని అన్నారు. సబ్ జూనియర్స్ 3 45 తరగతుల వారికి మీకు నచ్చిన చిత్రం వేయాల్సి ఉంటుందని అన్నారు. జూనియర్స్ 6,7 తరగతుల వారికి మీకు నచ్చిన సాంప్రదాయ క్రీడ అనే అంశంపై పోటీ ఉంటుందని అన్నారు. సీనియర్స్ 8, 9,19 తరగతుల వారికి మీకు నచ్చిన సైన్స్ ఆవిష్కరణ అనే అంశంపై పోటీ ఉంటుందని అన్నారు. పోటీలలో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ కొరకు 93479 50085 నెంబర్ కు ఈ నెల 7 వ తేదీ లోగా ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు అరసవిల్లి గిరిధర్, రమేష్, ఎ.సంధ్య, సౌజన్య, సుధారాణి,. ఈ. శ్రవణ్, డాక్టర్ సుష్మా పాల్గొన్నారు.

కట్టలేరుపై వంతెన నిర్మించాలి : డివి కృష్ణ



ప్రజాశక్తి–గంపలగూడెం: గంపలగూడెం – వినగడప గ్రామాల మధ్యన గల కట్టలేరు వంతెన దెబ్బతిని ఏడేళ్లైనా నేటికి పునరుద్ధరించకపోవడం దుర దృష్టకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అన్నారు. గంపలగూడెంలోని కట్టలేరు ప్రాంతాన్ని డివి.కృష్ణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల తమ పార్టీ ఆందోళన చేపట్టిన విషయంపై తిరువూర్ ఆర్‌డిఒ స్పందించి, 15 రోజుల్లో తాత్కాలిక రహదారిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ నేటికీ కార్యరూపం దాల్చకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రహదారిని గత రెండు నెలలుగా పూర్తి చేయకపోవడం పాలకులకు ఎంతవరకు సబబని ప్రశ్నించారు. గడిచిన రెండు రోజుల క్రితం వినగడపకు చెందిన ఓ వ్యక్తి తన ఇంటి శుభకార్యం కోసం తాత్కాలిక రహదారిని పునరుద్ధరించారని తెలిపారు. వెంటనే తాత్కాలిక రహదారి పనులు పూర్తి చేసి, శాశ్వత వంతెన నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మద్దిరెడ్డి వెంకట రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు మల్లవరపు కుటుంబరావు, మీసాల గోపి, ఉన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు

- ఐపిఇ మహబూబ్ బాషా



విజయవాడ రూరల్: చదువుతోపాటు క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబనరిచిన వారికి ఎలాంటి రాత పరీక్ష లేకుండానే నేరుగా ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తాయని, అందుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్‌సీనే చక్కని ఉదాహరణ అని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఐపీఈ) డాక్టర్ ఎస్‌కే మహబూబ్ బాషా చెప్పారు. విద్యార్థులు పాఠశాలస్థాయి నుంచే చదువుతోపాటు క్రీడలలో ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక అశోక ఫంక్షన్ హాల్‌లో అంతర్ జిల్లాల అండర్ – 14, 17 బాల బాలికల ఫ్రీస్టైల్, అండర్ 17 బాలుర గ్రీకో రోమన్ రెజ్లింగ్ (కుస్తీ) పోటీలను ఐపీఈ డాక్టర్ మహబూబ్ భాషా మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీలకు ఉమ్మడి 13 జల్లాల నుంచి సుమారు 750 మంది క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ ప్రభుత్వం స్కూల్ గేమ్స్ స్థాయిని మరింత పెంచిందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల పోటీలను నిర్వహిస్తున్న నున్న జడ్పీహెచ్ స్కూల్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హైస్కూల్ హెచ్‌ఎం సూరపనేని రవి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టోర్నీ పరిశీలకు చిటికిన రమేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ గడ్డం కుమార్, ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జీ భూషణం, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ స్కూల్ గేమ్స్‌కు 'ఎస్‌ఆర్‌ఆర్' విద్యార్థులు



ప్రజాశక్తి – ఎడ్యుకేషన్ : ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పది ర్యాగింగ్ టోర్నీల్లో ప్రతిభ చూపిన ఎస్‌ఆర్‌ఆర్ చెస్ కోచింగ్ అకాడమీ విద్యార్థులు నేషనల్ స్కూల్ గేమ్స్‌కు ఎంపికయ్యారని అకాడమీ డైరెక్టర్ పి.రేణుక తెలిపారు. నగరంలోని చెస్ అకాడమీలో ఎంపికయిన క్రీడాకారులకు అభినందన కార్యక్రమం మంగళవారం జరిగింది. రాష్ట్ర స్థాయి ఐదు టోర్నీల్లో ఆడి నేషనల్‌కు ఎంపికయ్యారని తెలిపారు. అండర్ 14 బాలికల క్యాటగిరిలో మొదటి స్థానంలో కె. కావ్య (42/50), ఐదవ స్థానంలో జే.లాస్య (25/50) సాధించారనీ అన్నారు. అండర్ 16 ఓపెన్ క్యాటగిరిలో మూడవ స్థానంలో ఎస్.నీరజ్ కుమార్ (35/50) సాధించారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరిలో అస్సాంలో జరిగే నేషనల్ స్కూల్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారన్నారు.

'అమృతాంజన్ హెల్త్‌కేర్' నూతన ఉత్పత్తులు

ప్రజాశక్తి – విజయవాడ అర్బన్ : అమృతాంజన్ హెల్త్‌కేర్ తమ ఐకానిక్ పసుపు బామ్‌ను ప్రజలకు బాగా గుర్తుండిపోయిన ప్యాకేజింగ్‌లోనే అంటే క్లాసిక్ గాజు సీసాలో తిరిగి విడుదల చేసిందని సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మణి భగవరీశ్వరన్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. గాజు సీసా పునరాగమనం, ప్లాస్టిక్‌ను తగ్గించడం ద్వారా సుస్థిరతకు బ్రాండ్ నిబద్ధతను కూడా బలపరుస్తుందని తెలిపారు. బామ్ రాకను మరింత ప్రత్యేకంగా చేయడానికి, ఇప్పుడు ప్రతి సీసా 25 శాతం అదనపు బామ్‌తో వస్తుందన్నారు. తద్వారా తరతరాలుగా నమ్మిన సౌకర్యాన్ని కుటుంబాలు మరింత ఎక్కువగా పొందేలా చూస్తుందని, ఈ వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ, అమృతాంజన్ తమ కొత్త ప్రచారమైన హర్ దర్ద్ మిటాయేను రెండు కొత్త టీవీసీలతో ప్రారంభించిందని అని తెలిపారు.